నేడు అందోల్‌లో
ఆత్మీయ సమ్మేళనం

■ హాజరుకానున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి

రేగోడ్, జనవరి 28: మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాలతో అందోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం నిర్వహిపస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బుచ్చయ్య తెలిపారు. అందోల్‌లోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. రేగోడ్ మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, యువ నాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి వస్తున్నారన్నారు.

రామాగౌడ్ సేవలు
చిరస్మరణీయం

పెద్దశంకరంపేట, జనవరి 28 : రామాగౌడ్ సేవలు చిరస్మరనీయమని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార సంస్థ మాజీ చైర్మన్ దివంగత విగ్రాం రామాగౌడ్ 2వ వర్ధంతి సందర్భంగా రేణుకామాత ఆలయం ఎదుట ఉన్న విగ్రాం రామాగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాశ్‌గౌడ్, దాదిగారి గంగాధర్, సురేశ్‌గౌడ్, బక్కారెడ్డి, సూర్యప్రకాశ్, రజనీకాంత్, రాజుగౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్
సర్వసభ్య సమావేశం

చిన్నశంకరంపేట, జనవరి 28: నేడు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెండు బైకులు ఢీ..
ఒకరు దుర్మరణం

మెదక్‌రూరల్, జనవరి 28 : ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం రాత్రి మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పేరూరు శివారులో జరిగింది. ఎస్సై అమర్ తెలిపిన వివరాలు.. పేరూరుకు చెందిన కంచన్‌పల్లి నర్సింహులు (34) మెదక్ వెళ్లి వస్తుండగా పాపన్నపేట మండలం నార్సింగ్‌కి చెందిన పోచయ్య, కృష్ణ మరో బైకుపై మెదక్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురెదురుగా బైకులు ఢీకొన్నగా నర్సింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయాలైన ఇద్దరిని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ దవాఖానకు తరలించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని మెదక్ రూరల్ పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమర్ తెలిపారు.

గుర్తు తెలియని
మృతదేహం లభ్యం

పాపన్నపేట, జనవరి 28 : పాపన్నపేట మండలం పొడ్చన్‌పల్లి గ్రామ శివారులో ఉన్న మంజీరా నదిలో గుర్తు తెలియని సుమారు 60 నుంచి 65 ఏండ్ల వయస్సున్న వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు. చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు భావిస్తున్నామని, వివరాలు తెలిస్తే పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client Putti Sunanda W/o. V. Ramesh, R/o. Goutham Nagar, Balanagar, Hyderabad. Was filed a Suit No. 899/2022 against the 1. Putti Swamy, 2. Putti Srinivas,3. Putti Pochavva, 4. Putti Bharathamma, 5. Putti Ramulu, 6. Putti Mallamma, 7. Putti Siddiramulu, for partition and Separate possession, the same is pending before the Hon'ble I addl Junior Civil Judge At. Medak, while pendency of the above suit the defendants with Lis-Pendency are trying to alienate the Suit Scheduled properties to third parties.

Notice is hereby given to the General Public that any person or persons whomsoever who may deal with land more Particularly described in the Schedule hereunder written with any of parties mentioned above will do so at his own risk and such dealing shall be liable to prosecute as per Law.

"A" SUIT SCHEDULE PROPERTY

All the above lands are situated in Sy. No. 294, admeasuring Ac. 2-00 Guntas, in Sy. No. 284 Ac. 1-Guntas and also having Ac. 2-00 Guntas the total admeasuring having Ac. 5-00 Guntas situated at Bagarthi Palli village and Bhiknoor Mandal, Kamareddy District (erstwhile Nizamabad District) and bounded as follows. **North:** Neighbors Agriculture Land, **South:** Neighbors Agriculture Land, **East:** Neighbors Agriculture Land, **West:** Neighbors Agriculture Land.

"B" SUIT SCHEDULE PROPERTY

All the house property situated at H.No. 12-103, Ramayampet, Gandhi Road, Medak District bounded as follows. **North:** Neighbors House, **South:** Neighbors House, **East:** Neighbors House, **West:** Road.

"C" SUIT SCHEDULE PROPERTY

All the above lands are situated in Sy. No. 1459/ 1 for Ac. 0-08 Guntas and Sy. No. 1037/ Ac. 0-10 Guntas total extent of an Ac. 0-18 Guntas situated at Ramayampet Village and Mandal, Medak District. **North:**Neighbors Agriculture Land, **South:** Road, **East:** Neighbors Agriculture Land, **West:** Neighbors Agriculture Land.

If any person or persons trying to enter any agreement in any manner of above scheduled property pending Partition Suit No. 899/2022 the transactions are illegal and liable to prosecute as per Law.

Sd/- **K.BUCHI BABU, K.MAHESH, DURGA REDDY**, Advocates
Off: Flat No. 205, 2nd Floor, Mehtab Arcade, Tarnaka, Secunderabad-500017.
Cell: 9246373807



ఏటిగడ్డమాందాపూర్‌లో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

మంజూరైన పనులు పూర్తి చేయాలి

■ కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత
■ ఆరు గ్యారెంటీలు అమలుచేయాలి
■ కేసీఆర్ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారు
■ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం, జనవరి 28 : కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతారెడ్డి అన్నారు. కొల్చారం మండలం ఏటిగడ్డ మాందాపూర్, నాయిన్ జలాల్‌పూర్, కొంగోడు గ్రామాల్లో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏటిగడ్డ మాందాపూర్ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ రైతులు అడగకుండానే రైతుబంధు (పంట పెట్టుబడి) ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని, కరెంటు, ఎరువులు, విత్తనాలకు ఇబ్బందులు పడ్డ దాఖలాలు లేవన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. రైతుబంధు ఇవ్వక వరి నాట్లు వేయడం వెనుకబడిపోయాయన్నారు. డిసెంబర్ 9న రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తానని, రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఇవ్వకపోవడంతో పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన గృహలక్ష్మి ఇండ్లను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో మళ్లీ దరఖాస్తులు తీసుకున్నదన్నారు. ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల్లో మహాలక్ష్మి, రూ.4వేల పింఛన్, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుచేయాలన్నారు. ఏటిగడ్డ మాందాపూర్‌లో ఏటిగడ్డకు పోయే రోడ్డుకు పదిహేను లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు, వచ్చే వానకాలం వరకు రోడ్డు మంజూరు చేయిస్తానని తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీపీ మంజుల,సర్పంచ్‌లు కర్రె లచ్చయ్య, మంజుల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు కోనాపూర్ సంతోష్‌రావు, పంచాయత్‌రాజ్ డీఈ అమరేశ్వర్, ఎంపీడీవో గణేశ్‌రెడ్డి, ఏఈ ఇర్ఫాన్ హుస్సేన్, సర్పంచ్‌లు గోదావరి, రమేశ్, నెల్లి కిష్టయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ అహ్మద్, సీడీసీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేశ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు రాజాగౌడ్, మల్లాగౌడ్, విజయేందర్‌రెడ్డి, చిన్నరాయన్న, వెంకటనర్సింహులు, నింగోల్ల చెన్నయ్య, వడ్ల ప్రభాకర్, దొడ్ల ఆంజనేయులు, శ్రీశైలం, కరెంటు రాజాగౌడ్, చిన్న రాములు, పాండ్ర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలను అభివృద్ధి చేయాలి



చిత్తారమ్మ అమ్మవారి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

■ మున్సిపల్ అభివృద్ధికి ఏసీడీఎఫ్‌లో రూ.25 కోట్లు కేటాయించాం
■ నిధులకు ప్రాసీడింగ్ ఇచ్చాం
■ బీఆర్ఎస్ పథకాలు అమలు చేయాలి
■ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట, జనవరి 28: కేసీఆర్ ప్రభుత్వంలో రామాయంపేట మున్సిపల్‌కు మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులను స్థానిక అభివృద్ధికే కేటాయించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామాయంపేటకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే చిత్తారమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.25 కోట్లు మంజూరు చేశారని, నిధులను కచ్చితంగా రామాయంపేట అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి ఏసీడీఎఫ్ నిధులు రూ. 25 కోట్లు కేటాయించినట్లు, ఈ నిధులను వెనుకకు పంపించొద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాల్లో ఒక్కటి రద్దు చేసినా ఊరుకోమన్నారు. పథకాలకు మీ పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదని, రద్దు చేస్తే ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రం, ఏఎంసీ మాజీ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్లు, సగర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మర్కు దత్తు, కల్వకుంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ సుందర్‌సింగ్, విద్యాకర్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు భూమయ్య, రమేశ్, నాగభూషణం, బాలరాజు, సురేశ్, పోచయ్య, మర్కు నగేశ్, మర్కు యాదగిరి మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

- మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

చిన్నశంకరంపేటలో కల్యాణమండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

చిన్నశంకరంపేట, జనవరి 28: పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సూచించారు. ఆదివారం మండలంలోని టి.మాందాపూర్, రుద్రారం గ్రామాల్లో పంచాయతీ భవనాలు, గవ్వలపల్లిలో ఓలియో దాసరి సంఘ భవనం, యువజన సంఘ భవనం, గవ్వలపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం చిన్నశంకరంపేటలో రాధాస్టీల్ పరిశ్రమ ఎండీ సునీల్ అగర్వాల్ సౌజన్యంతో నిర్మించిన రాధేశ్ అగర్వాల్ కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజిరెడ్డి భిక్షపతిగౌడ్, గోపాల్‌నాయక్, మంగాదేవి, లక్ష్మీలక్ష్మణ్, ఉపసర్పంచ్ జీవన్, నాయకులు పాల్గొన్నారు.

నేడు నర్సాపూర్
మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

నర్సాపూర్, జనవరి 28 : నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ నియమించిన గెజిటెడ్ అధికారి/ తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని వెల్లడించారు.

సీఐల బదిలీలు

మెదక్ అర్బన్, జనవరి 28 : జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను ప్రభుత్వం బదిలీచేసింది. సీసీఎస్ మెదక్‌లో విధులు నిర్వహిస్తున్న దిలీప్‌కుమార్‌ను మెదక్ పట్టణ ఎస్‌హెచ్‌వోగా బదిలీచేశారు. మెదక్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశాన్ని రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. టీ.లక్ష్మీబాబు రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఐజీపీ మల్టీ జోన్ రిపోర్ట్ చేయాలన్నారు. ఐజీపీ మల్టీజోన్ వెటింగ్ లిస్ట్‌లో ఉన్న సీఐ రేణుక అల్లాదుర్గం సీఐగా, అల్లాదుర్గం సీఐగా విధులు నిర్వహిస్తున్న జార్జ్ ఐజీపీ మల్టీజోన్-1లో రిపోర్ట్ చేయాలని సూచించారు. రెడ్డ్యాబోయిన కృష్ణ బిచ్‌కుంద సర్కిల్, ఐజీపీ మల్టీజోన్-1లో తూప్రాన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, తూప్రాన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న టీ.శ్రీధర్ ఐజీపీ మల్టీజోన్-1లో రిపోర్ట్ చేయాలని సూచించారు. రంగ కృష్ణ గజ్వేల్ టౌన్ ఇన్‌స్పెక్టర్-2, సిద్దిపేట్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న కృష్ణ నర్సాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీఅయ్యారు. నర్సాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ లాల్ మాదర్ ఐజీపీ మల్టీజోన్-1లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

ఆలయాల్లో పూజలు.. హాజరైన మాజీ ఎమ్మెల్యే

మైనంపల్లిని సన్మానిస్తున్న చిత్తారమ్మ ఆలయ కమిటీ

చిత్తారమ్మ ఆలయంలో శాంతికల్యాణం

నిజాంపేట/ రామాయంపేట, జనవరి 28 : మండలంలోని షౌకత్‌పల్లి తండాలో సేవాలాల్ మహరాజ్ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా గిరిజనులు సాంప్రదాయ దుస్తులను ధరించి సేవాలాల్ మహరాజ్, భవానీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవంలో మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మసూద్, మహేందర్, మారుతి, నరేందర్, మహేశ్, నసీరొద్దీన్, బాలయ్య, ఎంఎస్ఎస్‌వో మండల ఇన్‌చార్జి వెంకటేశ్‌గౌడ్ ఉన్నారు.

ఘనంగా చిత్తారమ్మ కల్యాణం

రామాయంపేటలోని చిత్తారమ్మ ఆలయంలో అమ్మవారికి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, నైవేద్యాలు, యజ్ఞాలు నిర్వహించారు. ఉత్సవాలకు మైనంపల్లి హన్మంతరావు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చౌదరి సుప్రభాతరావు, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి, నేతలు రాంచందర్‌గౌడ్, విప్లవ్, చింతల స్వామి, మర్కు దత్తు, పండరిగౌడ్, నాగభూషణం, సుంకోజు దామోదర్‌చారి, ప్రకాశ్, శ్రీధర్‌రెడ్డి, మర్కు నగేష్, యాదగిరి ఉన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటా: మైనంపల్లి

పద్మశాలీలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం రామాయంపేటలో నిర్వహించిన పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనానికి మైనంపల్లి హాజరయ్యారు. మార్కండేయ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి, నాయకులు రాంచందర్‌గౌడ్, విప్లవ్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మద్దెల రమేశ్ తదితరులు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

మెదక్ అర్బన్, జనవరి 28 : మెకానిక్ షెడ్‌లో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్‌లోని సాయిదత్త థియేటర్ ఆటోనగర్ వద్ద ఆదివారం జరిగింది. సీఐ వెంకటేశ్ కథనం.. చిన్నశంకరంపేట మండలం చెన్నాయిపల్లికి చెందిన మహేశ్ (24) మెకానిక్ షెడ్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహేశ్ ఏడేండ్లుగా బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. మృతుడి అన్న బాల్యాల రాజలింగం ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దుర్గామాతను దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు

దుర్గామాతను రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ వెంట మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి జగపతి ఉన్నారు.
- పాపన్నపేట, జనవరి 28

కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ

అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో పథకాలు సాధించిన మెదక్ విద్యార్థులు

మెదక్ అర్బన్, జనవరి 28 : అంతర్జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు రెంజుకి షోటోకాన్ వ్యవస్థాపకుడు మాస్టర్ నగేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ కారాటే పోటీల్లో ఇండియా, భూటాన్, జపాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్‌తోపాటు సుమారు 30 దేశాల 300 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. గర్ల్స్ అండర్ కటాస్ విభాగంలో సుహానిక, నీక్షిత, జయశ్రీ సిల్వర్ మెడల్, గర్ల్స్ అండర్-12 కరాటే విభాగంలో జాన్సీ గోల్డ్, సోమయ్య సిల్వర్ , బాయ్స్ అండర్ 9 కరాటే విభాగంలో దేవకుమార్ గోల్డ్, శాంతికుమార్ గోల్డ్, రిత్విక్ గోల్డ్, సోఫియాన్ సిల్వర్, బాయ్స్ అండర్-10 కరాటే విభాగంలో శ్రీరాజ్ గోల్డ్, విహాన్ సిల్వర్, బాయ్స్ అండర్ -11 విభాగంలో అఖిల్ గోల్డ్, బాయ్స్ అండర్ -12 విభాగంలో మని వర్ధన్ గోల్డ్, మొత్తం 8 బంగారు, ఆరు వెండి పథకాలు సాధించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

పతకాలు అందుకున్న విద్యార్థినులు

చిన్నశంకరంపేట, జనవరి 28 : కరాటే పోటీల్లో మిర్జాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సెకండ్ ఇంటర్నేషనల్‌లో ఓపెన్ ఇన్విటేష్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీ లు నిర్వహించారు. మిర్జాపల్లి జడ్పీస్కూల్ విద్యార్థినులు అంజలి, నిహారిక, రేణుక, ప్రసన్న, కృతిక, నీరజ, దీపిక, తేజశ్రీ 6 బంగారు, 1 రజిత పతకం సాధించారని హెచ్ఎం పుష్పవేణి తెలిపారు. విజేతలకు సినీనటుడు సుమన్ పతకాలను అందజేశార న్నారు. కరాటే మాస్టర్ కిషన్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లాలకు అలవాటుపడి చోరీలు

నిందితులను ప్రవేశపెట్టిన రామాయంపేట పోలీసులు

- రామాయంపేటలో పోలీసుల తనిఖీ
- ముగ్గురిపై కేసు నమోదు.. అరెస్టు

రామాయంపేట, జనవరి 28 : జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని అదుపులో తీసుకున్నట్లు రామాయంపేట ఎస్సై రంజిత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు.. రామాయంపేట బస్టాండులో ఈనెల 23న ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న ప్రయాణికుడి వద్ద నుంచి రూ.50 వేలు చోరీ జరిగింది. అదే రోజు బాధితుడు భిక్కనూరు మండలం భగీరథ్‌పల్లికి చెందిన నర్సింహులు రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శనివారం రాత్రి ఓ కారులో ముగ్గురు తప్పతాగి రామాయంపేట వద్ద పోలీసుల కంట్లో పడ్డారు. ముగ్గురిని తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని కారు, అందులో రూ.50 వేలు దొరికినట్లు పోలీసులు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా తాము దొంగతనాలకు పాల్పడుతున్నామని తెలిపారు. ముగ్గురిని శనివారం రాత్రి మెదక్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు.

31న మెదక్‌లో అథ్లెటిక్స్ పోటీలు

మెదక్ అర్బన్, జనవరి 28 : జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ నెల 31 న ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రమణ, మధుసూదన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అండర్-8,-10,-12,-14 విభాగాల్లో బాలబాలికలకు రన్స్‌తో జమ్స్ విభాగాల్లో ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకురావాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఫిబ్రవరిలో భద్రాది కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా తరపున పాల్గొంటారన్నారు. వివరాలకు 9963005540 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

పూజలు అందుకుంటున్న దుర్గామాత

పాపన్నపేట, జనవరి 28 : ఏడుపాయల పుణ్యక్షేత్రంలోని వనదుర్గా భవానీ మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. పలు ప్రాంతాల నుంచి ఏడుపాయల చేరుకున్న భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్, యాదగిరి ఏర్పాట్లు చేశారు. వేదపండితులు శంకరశర్మ, పార్థీవశర్మ, మురళీధర్ ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై మహిపాల్‌రెడ్డి బందోబస్తు చేపట్టారు.

క్యూలైన్‌లో భక్తుల సందడి

మల్లన్నకు పట్నం.. భక్తుల పరవశం

మల్లన్న ఆలయంలో పట్నం వేసి పూజలు చేస్తున్న భక్తులు

మెదక్ రూరల్, జనవరి 28: మెదక్ మండలంలోని మంబోజిపల్లి శివారులో ఉన్న కోరమీసాల కొయ్యగుట్ట మల్లన్న ఆలయంలో పూజారి మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం వేకువజామునే నుంచి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు పూజారులు గంగరేగు చెట్టు వద్ద పట్నం వేశారు. మహిళా భక్తులు బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం అన్నదానం చేశారు.

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

భక్తులను ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 28: మెదక్ చర్చి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, పర్యాటకులతో చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ప్రత్యేక ప్రార్థనల్లో వేలాది మంది పాల్గొన్నారు. అనంతరం చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య, పాస్టర్లు భక్తులనుద్దేశించి దైవసందేశం వినిపించారు. పాస్టర్లు శ్రీనివాస్, డేవిడ్, జైపాల్, సువర్ణ భక్తులను ఆశీర్వదించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, శాంసన్ సందీప్, గెలెన్ చిత్తరంజన్, సువన్‌డగ్లస్, జాన్సన్, వికాస్, నోబుల్‌సన్, జాయ్‌ముర్రే, సుశీల్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు